ప్రచార హోరు.. గులాబీ జోరు

శాంతినగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న దారపునేని రాంబాబు

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు నర్రా రాము, కార్యకర్తలు

ఓటేయ్యాలని అభ్యర్థిస్తున్న మహిళా నాయకురాలు ఈర్ల భారతి

లక్ష్మీనగరంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

భద్రాచలం, నవంబర్ 16: భద్రాచలం పట్టణంలో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించాయి.

బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి..

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కట్టాలని 149 బూత్ కమిటీ నాయకులు దారపునేని రాంబాబు, దుద్దుకూరి సాయిబాబా అన్నారు. గురువారం వారు స్థానిక నాయకులతో కలిసి శాంతినగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతే..

కాంగ్రెస్‌కు ఓటెస్తే మళ్లీ రాష్ట్రం అధోగతి పాలవుతుందని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని పట్టణ పరిధిలోని 147వ బూత్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నర్రా రాము అన్నారు. గురువారం ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ భద్రాచలంలో రూ. 38.50 కోట్లతో కరకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, ఇటీవల శంకుస్థాపన సైతం పూర్తయిందన్నారు. డిసెంబర్‌లో పనులు ప్రారంభమవుతాయని, బీఆర్ఎస్ గెలిస్తే మరిన్ని అభివృద్ధి పనులకు ఆస్కారం ఉంటుందన్నారు. బీఆర్ఎస్ నాయకురాలు ఈర్ల భారతి పట్టణంలోని పలుచోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఇదే ఒరవడి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలన్నారు.

లక్ష్మీనగరంలో ఇంటింటి ప్రచారం

దుమ్ముగూడెం, నవంబర్ 16: మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావును ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తేనే ఏజెన్సీ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మి, ఎంపీటీసీ తిరుపతి రావు, నాయకులు జానీ పాషా, డింగి నాగేశ్వరరావు, కొండపల్లి నరేంద్ర, అయ్యప్పరెడ్డి, శ్రీధర్, పొడుతూరి నాగరాజు, డేగల రవి, సిద్ధి వెంకటరమణ, పోడకలపల్లి శ్రీను, తెప్పలవలస కొండా, వెంకట్, గంగరాజు, వెంకన్న, రాజు, పెద్దిరాజు, జీరి సత్యనారాయణరెడ్డి, జంగిటి రాము, చింగిరి సురేశ్, మున్నా పాల్గొన్నారు.

వెంకటాపురం మండలంలో..

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 16: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బుధవారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, వైద్యుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావును ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ ముఖ్యనేతలు గూడవర్తి నర్సింహమూర్తి, చిడెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ, ముడుంబాశ్రీను, పిల్లారశెట్టి మురళి, జాగర శాంతమూర్తి, జక్కుల సమ్మయ్య, మాధురి పాల్గొన్నారు.

తెల్లం వెంకట్రావును గెలిపించండి

ఉద్యమనేత తిప్పన సిద్ధులు

పర్ణశాల, నవంబర్ 16 : బంగారు తెలంగాణ కావాలంటే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించాలని 1969 తెలంగాణ ఉద్యమనేత తిప్పన సిద్ధులు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతానగరంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను నమ్మకుండా మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ముక్కెర శ్రీనివాసరావు, సుధాకర్, కిరణ్, దాక్షాయని, మద్ది శ్రీనివాసరెడ్డి, మంగమ్మ, నాగేశ్వరరావు, జయంతికాలనీ వాసులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

ప్రచారంలో మాట్లాడుతున్న తిప్పన సిద్ధులు

భద్రాచలం అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

భద్రాచలం, నవంబర్ 16 : భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు భద్రాచలం రిటర్నింగ్ అధికారి మాలోత్ మంగీలాల్ గురువారం ప్రకటనలో తెలిపారు. బీఎస్పీ అభ్యర్థి ఇర్సా రవికుమార్‌కు ఏనుగు గుర్తు, సీపీఎం(ఐ) అభ్యర్థి కారం పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం, బీజేపీ అభ్యర్థి కుంజా ధర్మారావుకు కమలం పువ్వు, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కారు, గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థి చింతా అరుణకు తురా ఊదుతున్న మనిషి, భారత చైతన్య పార్టీ తరపున పోటీ చేస్తున్న పూనెం ప్రదీప్‌కుమార్‌కు చెరుకుగడ పట్టుకున్న రైతు గుర్తు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున పోటీలో ఉన్న మడకం మిత్రకు బ్యాట్ గుర్తు, ధర్మ సమాజ్ పార్టీ తరపున రంగంలో ఉన్న రవ్వా భద్రమ్మకు టార్చిలైట్, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఉబ్బా సీతారాములుకు వజ్రం, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్కా సాయిబాబుకు గాజు గ్లాసు, మరో స్వతంత్ర అభ్యర్థి పాండ్రు హేమసుందర్‌కు ఉంగరం, స్వతంత్ర అభ్యర్థిగా ఉన్న మర్మం తిరుపతమ్మకు కుట్టుమిషన్ గుర్తు కేటాయించినట్లు పేర్కొన్నారు.

రోడ్‌షోలో మాట్లాడుతున్న భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

నేను మీవాడిని.. గెలిపించండి

డాక్టర్ తెల్లం వెంకట్రావు

చర్ల, నవంబర్ 16 : నేను మీవాడిని.. నన్ను గెలిపించండి మీ అందరికీ సేవ చేస్తానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెకంట్రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రం చర్లలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలుచేసిన సంక్షేమ పథకాలను ఒక్కసారి గుర్తుతెచ్చుకొని ఓటు వేయాలని కోరారు. బడుగు, బలహీనవర్గాల కోసం కేసీఆర్ మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనున్నారని తెలిపారు. ఒక డాక్టర్‌గా మీ అందరికీ సేవలందించిన నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ ప్రాంతం గురించి కనీస అవగాహనలేని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడం వల్ల భద్రాచలం నియోజకవర్గం అన్నిరంగాల్లో వెనుకబడిందన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు.

చాగల్లులో రామయ్య కల్యాణం

చాగల్లులో రామయ్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రామయ్యకు నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 16 : ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో రామయ్య కల్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచారరథంలో కల్యాణం జరిగింది. 18వ తేదీన భీమవరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో, 19వ తేదీన తణుకులోని ఆకుల బోర్డు ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో, 21వ తేదీన కొవ్వూరు సమీపంలోని పెనకరమెట్టలో, 23వ తేదీన దేవరాపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో, 24వ తేదీన హనుమాన్‌జంక్షన్‌లో, 25వ తేదీన నిడదవోలు సమీపంలోని ఉనకరమిల్లిలో ఉన్న కాపుల రామాలయంలో స్వామివారి కల్యాణాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. భక్తులు ఎవరైనా తమ ఊరిలో రామయ్య కల్యాణం జరిపించుకోవాలనుకుంటే దేవస్థానం అధికారులను సంప్రదిస్తే వారు ప్రచారరథాన్ని ఆ ఊరికి పంపి, దేవస్థానం అర్చకుల ద్వారా ఆ ఊరిలో స్వామివారి కల్యాణం జరిపిస్తారని చెప్పారు. కల్యాణంలో భక్తులు స్వామివారికి సమర్పించే కానుకలు, పట్టువస్త్రాలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి దేవస్థానం అధికారులకు అప్పచెబుతారని ఆమె పేర్కొన్నారు. ఆ చుట్టుపక్కల ఊర్లలో స్వామివారి కల్యాణం జరిపించాలనుకుని భద్రాచలం రాలేక ఇబ్బందులు పడే భక్తులు, తమ ఊరిలో స్వామివారి కల్యాణం నిర్వహించాలనుకునే వారు ఆలయ అధికారులను సంప్రదించి, కల్యాణ రుసుం చెల్లించి తమ ఊరిలో స్వామివారి కల్యాణాన్ని జరిపించుకోవచ్చని ఈవో పేర్కొన్నారు.

రాములోరి నిత్య కల్యాణం

భద్రాచలం, నవంబర్16: భద్రాద్రి రామాలయంలో గురువారం అర్చకులు స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం చేపట్టారు. అనంతరం నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ వేడుకకు హాజరైన దంపతులకు స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.